**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 15 జూలై, 2021.

**తెలుగు అకాడమీ పేరు మార్పు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి**
**-సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ**

తెలుగు అకాడమీని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు సంస్కృతం అకాడమీగా మార్చడం సరి కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ అభిప్రాయపడుతోంది. ప్రాథమిక విద్యతోసహా బోధనలో తెలుగు మాధ్యమాన్ని నిర్వీర్యం చేస్తూ పలు చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు తెలుగు అకాడమీని నీరుగార్చుతూ నిర్ణయించడం అన్యాయం. ప్రజల మాతృ భాషను పరిరక్షించడం, సుసంపన్నం చేయడం ప్రభుత్వ బాధ్యత కాగా దాన్ని విస్మరించి బలహీనపర్చే చర్యలకు పాల్పడడం తగదు. తెలుగును ప్రాచీన భాషగా కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించింది. తెలుగు భాషాభివృద్ధికి, విస్తృత పరిశోధనకు అవసరమైన నిధులను కేంద్రం నుండి రాబట్టడానికి కృషి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తెలుగు అకాడమీ పేరును మార్చడం అసమంజసం.

బోధనా మాధ్యమంతోసహా తెలుగు భాష అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, తెలుగు అకాడమీ పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి